DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 21-04-2026

## బుద్వేల్ గడ్డ హిందువుల అడ్డ



- ప్రపంచ దేశాలు కలిసివచ్చిన హిందువులను కదిలించలేవు
- శ్రీ మాణికేశ మహాసంస్థానం దామర్ చేడు

9

- తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ



# దండకారణ్యంలో దడపుట్టించే కాల్పులు

- నలుగురు జవాన్లు, ఎస్సైకి గాయాలు
- అడవుల్లోకి తప్పించుకున్న మావోయిస్టులు
- భారీగా మోహరించిన భద్రతా బలగాలు
- రంగంలోకి 10 వేల కోబ్రా, గ్రేహౌండ్స్ దళాలు
- యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్న దండకారణ్యం
- మావోయిస్టు అగ్రనేతకు జార్ఖండ్ పోలీసుల హెచ్చరిక
- నెలరోజుల గడువు.. లొంగిపోమని ఆదేశం
- లొంగితే కోటి రూపాయల రివార్డు
- లేకపోతే ఎన్కౌంటరేనని హెచ్చరిక
- ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుంటాం – పోలీసులు

**రెండు రోజులుగా హోరాహోరీగా ఎదురుకాల్పులు**

**ఏటూరునాగారం (క్రైమ్),ఏప్రిల్ 20 (డీడీ9 వార్త):** ఛత్తీస్ గఢ్–జార్ఖండ్ సరిహద్దుల్లోని దండకారణ్య అడవుల్లో భీకర కాల్పులు చోటుచేసుకున్నాయి. జార్ఖండ్ రాష్ట్రంలోని పశ్చిమ సింగ్ భూమ్, బాబుడేగ్ ప్రాంతాల అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు గెరిల్లా దళాలతో మకాం వేసినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఇరువర్గాల మధ్య రెండు రోజులుగా హోరాహోరీగా జరిగిన కాల్పుల్లో పోలీసు వైపు నలుగురు జవాన్లు, ఒక ఎస్సై గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. మరోవైపు మావోయిస్టులు కూడా గాయాలతో అడవుల్లోకి తప్పించుకున్నట్లు తెలుస్తోంది.

2

## సింగరేణి భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- అనుమతి లేని కట్టడాలపై కఠిన చర్యలు – అధికారుల హెచ్చరిక
- అక్రమాలకు చెక్... సింగరేణి భూముల రక్షణకు కఠిన చర్యలు

6





## హేమ్లు విజ్జ (ఐతు) లొంగుబాటు ఖరారు

### ఈ రోజో రేపు అధికారిక ప్రకటన

**హైదరాబాద్:** మావోయిస్టు కార్యకలాపాల్లో కీలకంగా భావించే పిఎల్జిఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బెటాలియన్–1లో కీలక పరిణామం చోటు చేసుకున్నట్లు సమాచారం. ఈ బెటాలియన్‌కు చెందిన చివరి కమాండర్ హేమ్లు విజ్జ అలియాస్ ఐతు లొంగుబాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

2

- తనతో పాటు మరో 23 మంది లొంగుబాటుకు సిద్ధమైనట్లు సమాచారం
- తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోవడానికి సన్నాహాలు
- హేమ్లు విజ్జ లొంగుబాటుతో ఖాళీ అయిన పీఎల్జీఏ బెటాలియన్

- నలుగురు జవాన్లు, ఎస్సైకి గాయాలు
- అడవుల్లోకి తప్పించుకున్న మావోయిస్టులు
- భారీగా మోహరించిన భద్రతా బలగాలు
- రంగంలోకి 10 వేల కోబ్రా, గ్రేహౌండ్స్ దళాలు
- యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్న దండకారణ్యం
- మావోయిస్టు అగ్రనేతకు జార్ఖండ్ పోలీసుల హెచ్చరిక
- నెలరోజుల గడువు.. లొంగిపోమని ఆదేశం
- లొంగితే కోటి రూపాయల రివార్డు
- లేకపోతే ఎన్కౌంటరేనని హెచ్చరిక
- ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుంటాం – పోలీసులు



# దండకారణ్యంలో దడపుట్టించే కాల్పులు

## రెండు రోజులుగా హోరాహోరీగా ఎదురుకాల్పులు

ఛత్తీస్ గఢ్–జార్ఖండ్ సరిహద్దుల్లోని దండకారణ్య అడవుల్లో భీకర కాల్పులు చోటుచేసుకున్నాయి. జార్ఖండ్ రాష్ట్రంలోని పశ్చిమ సింగ్ భూమ్, బాబుడేగ్ ప్రాంతాల అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు గెరిల్లా దళాలతో మకాం వేసినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఇరువర్గాల మధ్య రెండు రోజులుగా హోరాహోరీగా జరిగిన కాల్పుల్లో పోలీసు వైపు నలుగురు జవాన్లు, ఒక ఎస్సై గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. మరోవైపు మావోయిస్టులు కూడా గాయాలతో అడవుల్లోకి తప్పించుకున్నట్లు తెలుస్తోంది.

**ఏటూరునాగారం (క్రైమ్),ఏప్రిల్ 20 (డీడీ9 వార్త):**



ప్రతీకార దాడుల అవకాశాలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సుమారు 10 వేల మంది కోబ్రా, గ్రేహౌండ్స్ బలగాలను రంగంలోకి దింపి కాంబింగ్ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. అటు మావోయిస్టులు, ఇటు భద్రతా బలగాలు భారీగా మోహరించడంతో ప్రాంతం మొత్తం యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. మావోయిస్టుల అగ్రనేత మిసిన్ బెస్రాకు జార్ఖండ్ పోలీసులు కీలక హెచ్చరిక జారీ చేసినట్లు సమాచారం. నెలరోజుల గడువు ఇస్తూ, ఈలోపు లొంగిపోతే కోటి రూపాయల రివార్డు అందిస్తామని సూచించినట్లు తెలుస్తోంది. లొంగిపోకపోతే కఠిన చర్యలు తప్పవని, ఎన్ కౌంటర్ కూడా జరిగే అవకాశముందని పోలీసు వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. అడవుల్లో భారీగా బలగాలను మోహరించి, అతడిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుంటామని అధికారులు హెచ్చరించినట్లు తెలుస్తోంది. దండకారణ్యం అడవుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొనగా, పరిస్థితులు మరింత ఉద్రిక్తం కావచ్చని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మిసిన్ బెస్రా లొంగిపోతాడా... లేక ఎదురుకాల్పుల్లో పరిస్థితి మరింత విషమమవుతుందా అన్నది వేచిచూడాల్సి ఉంది.



# హేమ్లు విజ్జ (ఐతు) లొంగుబాటు ఖరారు

**హైదరాబాద్:** తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి హేమ్లు విజ్జ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తనతో పాటు మరో 23 మంది సభ్యులతో కలిసి తెలంగాణకు చేరుకుని, అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. లొంగుబాటుకు సంబంధించి తుది ప్రక్రియలు కొనసాగుతున్నాయని భద్రతా వర్గాలు సూచిస్తున్నాయి. ఇటీవల దండకారణ్యం అడవుల్లో భద్రతా బలగాలు చేపట్టిన భారీ కాంబింగ్ ఆపరేషన్లు, నిరంతర ఒత్తిడి కారణంగా మావోయిస్టు



కేడర్‌లో ఆందోళన పెరిగిందని సమాచారం. ఈ నేపథ్యంలోనే హేమ్లు విజ్జ వంటి కీలక నేతలు లొంగుబాటు వైపు మొగ్గుచూపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. హేమ్లు విజ్జ లొంగుబాటుతో PLGA బెటాలియన్–1 కార్యకలాపాలు దాదాపు నిలిచిపోతాయని అంచనా వేస్తున్నారు. ఇది మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా పరిగణించబడుతోంది. ఇంకా మరిన్ని లొంగుబాట్లు జరిగే అవకాశాలు ఉన్నాయని భద్రతా వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, ఈ అంశంపై అధికారిక ప్రకటన కోసం ఎదురుచూడాల్సి ఉంది. హేమ్లు విజ్జ నిజంగా లొంగిపోతే, అది మావోయిస్టు నెట్‌వర్క్‌పై పెద్ద ప్రభావం చూపే పరిణామంగా మారనుంది.

## గుంతల మయంగా మారిన రహదారి...

# ప్రజలకు ఇబ్బందులు

- కలెక్టర్‌కు దొరగొళ్ల రవి ఫిర్యాదు
- తక్షణమే కొత్త రోడ్డు వేయాలని విజ్ఞప్తి





**జనగామ ఏప్రిల్ 20(డిడి 9వార్త ) బ్యూరో**

ఇబ్రహీంపూర్ నుంచి కిలేషాపూర్ వరకు నిర్మించాల్సిన రహదారి పనులు శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ప్రారంభం కాకపోవడంతో స్థానికంగా అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ రహదారికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచినా పనులు మొదలుకాకపోవడం పై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రహదారి గుంతల మయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో సమస్య మరింత తీవ్రమవుతుందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై దొరగొళ్ల రవి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, రహదారిని తక్షణమే పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పనులు ప్రారంభంలోనే నిలిచిపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. శంకుస్థాపన అనంతరం పనులు వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు కాలేదని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకుని రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.



## అశ్వరావుపల్లి సర్పంచ్ చైతన్య రాజు కాంగ్రెస్‌లో చేరిక

**జనగామ ఏప్రిల్ 20(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామ సర్పంచ్ చైతన్య రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఆధ్వర్యంలో హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన చైతన్య రాజుతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని, ప్రజాసేవలో పారదర్శకతతో పాటు అవినీతికి తావు లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్యతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గృహప్రవేశం

**జనగామ ఏప్రిల్ 20(డిడి 9 వార్త ) బ్యూరో**

గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహాల పంపిణీ కొనసాగుతోంది. ఈ క్రమంలో సోమవారం గ్రామానికి చెందిన దొరగోళ్ల పాపమ్మ మాదారు కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటిని పరిశీలించి లబ్ధిదారుతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల గృహ కల సాకారమవుతోందని పేర్కొన్నారు. గతంలో ఇల్లు లేని నిరుపేదలు ఇబ్బందులు పడగా, ప్రస్తుతం ప్రభుత్వ సహకారంతో పక్కా గృహాల్లో నివసించే అవకాశం కలుగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని నాయకులు వెల్లడించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందన్నారు.





ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాసం పెల్లి లింగాజీ, మండల అధ్యక్షుడు కోల్ల రవి, సర్పంచ్ పోకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింత నరేష్, మేడిపల్లి నరేష్, దొరగోళ్ళ పర్వతాలు వార్డ్ సభ్యులు,బర్ల బాలరాజు నూనె ఉప్పలయ్య, దొరగోళ్ళ మహేష్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కెసిఆర్ సభకు తరలి వెళ్ళిన ములుగు బీఆర్ఎస్ నాయకులు

**డీ డీ 9 వార్త, ములుగు :**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ సాధకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జగిత్యాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ములుగు జిల్లా కేంద్రం నుండి టిఆర్ఎస్ నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, నాయకులు కోళ్ల వెంకన్న, దొడ్డపల్లి రఘుపతి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..





- **ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్న పాయం.**

**మణుగూరు. ఏప్రిల్ 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామానికి చెందిన అంకాల హైమావతి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నూతన గృహాన్ని నిర్మించుకుని సోమవారం రోజున గృహప్రవేశ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన గృహంలో పూజా కార్యక్రమంలో పాల్గొని, హైమావతి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరేలా కృషి కొనసాగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీఓ (ఎంపీడీవో, ఇంచార్జ్) వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సర్పంచ్ మడకం క్రిష్ణ, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రామప్ప లో పోలీసుల

# రక్షణ చర్యలు

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో రామప్ప వద్ద వెంకటాపూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో రక్షణ చర్యలు చేపట్టారు. రామప్ప దేవాలయానికి వచ్చే యువకులు రామప్ప సరస్సు తిలకించేందుకు అక్కడికి వచ్చి చెరువులో ఈత కొట్టడం జరుగుతుంది. ఈత కొట్టడం వల్ల చెరువులో మునిగి కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఒక తప్పు పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.





# ఎన్యుమరేటర్లకు శిక్షణ తరగతులు

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలంలో జనాభా లెక్కలు చేసేందుకు గాను ఎన్ని మరేటర్లకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా తాసిల్దార్ గిరిబాబు ఆధ్వర్యంలో ఎన్యుమ రేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. మాస్టర్ ట్రైనర్ రాజేష్, బాబురావు, ఓదెలు ఎన్యుమరేటర్లకు ఎలా నిర్వహించాలో తరగతుల్లో బో ధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 34 మంది ఉపాధ్యాయులు, ఏ ఎస్ ఓ నాగరాజు పాల్గొన్నారు.

# మొద్దులగూడెంలో నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- **సర్పంచ్ భూక్య సుమలత స్పందనకు గ్రామస్థుల అభినందనలు**



**గోవిందరావుపేట, ఏప్రిల్ 20 (డి డి 9 వార్త)**

పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో తలెత్తిన తాగునీటి సమస్యకు సర్పంచ్ భూక్య సుమలత తక్షణమే స్పందించి పరిష్కారం చూపించారు. మూడు గ్రామాల ప్రజలు ఆధారపడే బోరింగ్‌లో లోపం ఏర్పడటంతో గ్రామాల్లో నీటి కొరత తీవ్రంగా మారింది. ఈ వి షయాన్ని తెలుసుకున్న వెంటనే సర్పంచ్ సుమలత చర్యలు చేపట్టి, బోరింగ్ మరమ్మత్తులను వేగంగా పూర్తి చేయించారు. దీంతో గ్రామాల్లో మళ్లీ తాగునీటి సరఫరా సాధారణ స్థితికి చేరుకుంది. సర్పంచ్ చూపిన చురుకైన స్పందనకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి అంటే ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం అని నిరూపిం చిన సర్పంచ్ సుమలత నాయ కత్వం ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు. మూడు గ్రామాల ప్రజలకు మళ్లీ నీటి సౌకర్యం అందుబాటులోకి రావడం ఆనందకర విషయమ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆత్మీయ అభిమానాన్ని పంచుకున్న సూర్యనేని దంపతులు

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామం లో రామాలయం గుడి నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి సీతక్క తో పాటు మాజీ ఎమ్మెల్యే సూర్యనేని రాజేశ్వ రరావు కుమారుడు, మాజీ సర్పంచ్ సూర్యనేని ప్రసాద్ రావు దంపతులు హాజరయ్యా రు. వారి రాకతో గ్రామానికి చెందిన మహిళలు, ఆత్మీయం గా పలకరించి ఫోటోలు దిగి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పురస్కరించు కొని ప్రసాదరావు దంపతులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ రాజయ్య, ఎంబటి సదయ్య, కటకం శివకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల ఇందిరాదే వి, ఎంబటి మమత, చంద్రగిరి పద్మావతి, గడ్డం వెంకటేశ్వర్లు, బిక్కినేని సుజాత, పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలి..

- **ఎమ్మెల్యే పాయం కు,తహసీల్దార్ కు వినతి పత్రాలు అందజేసిన..**
- **ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాసర్ పాషా.**





**మణుగూరు. ఏప్రిల్ 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం లోని పి వి కాలనీ అటవీ ప్రాంతంలో ఉన్న రేగులగండి చెరువు వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం నాడు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు,మణుగూ రు తహసీల్దార్ అద్దంకి నరేష్ కు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా IFTU రాష్ట్ర ఉపాధ్య క్షులు నాసర్ పాషా మాట్లాడుతూ.. ప్రకృతి అందాలతో అలరారే రేగు లగండి చెరువు వద్దకు పండుగల సమయంలో,వారాంతపు సెలవు ల్లో,ముఖ్యంగా వేసవి సెలవుల్లో ఇక్కడికి పర్యాటకులు చాలా మంది వచ్చి సేదతీరుతుంటారని, పిల్లలు పెద్దలు అంతా ప్రకృతిని ఆస్వాది స్తూ మైమరచి పోతుంటారని, ఈత కొట్టడం ఇష్టమున్న కొందరు ఔత్సా హికులు చెరువులోకి దిగి ఈతకొడు తూ ఆనందిస్తుంటారు.అందుచేత గతంలో జరిగిన, ఈమధ్య కాలంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖల సమన్వ యంతో చెరువు చుట్టూ పటిష్టమైన రక్షణ కల్పించాలని,ముఖ్యంగా సెలవు రోజుల్లో సింగరేణి మరియు పోలీసు శాఖ ల ఆధ్వర్యంలో రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లైసెన్స్ నిల్...పర్మిషన్ ఫుల్...?

- **అక్రమ తవ్వకాలపై తాసిల్దార్ మౌనం...?**
- **ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని అధికార యంత్రాంగం...!**
- **ఆర్టీవో సాబ్ జర దేకో జీ...!**
- **సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి..**



**మణుగూరు, ఏప్రిల్ 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణు గూరు మండలంలో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు అదుపు తప్పుతు న్నాయి. నిబంధనలు కేవలం కాగి తాలకే పరిమితమయ్యాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కళ్లెదుటే రోజురోజుకు పెరుగుతున్న ఈ దందాపై ఎలాంటి చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.

ముత్యాలమ్మ నగర్ పంచాయతీ పరిధిలో సోమవారం బహిరంగం గా మట్టి తవ్వకాలు జరుగుతుం డగా, గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేట్ గార్డెన్ పేరుతో భారీగా మట్టి తరలింపు సాగుతు న్నట్లు సమాచారం. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ తవ్వ కాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ అంశంపై స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి మాట్లా డుతూ.. "మండలంలో ఎక్కడ చూసినా జెసిబిలు, ట్రాక్టర్లతో అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులకు సమాచారం ఇవ్వడా నికి ఫోన్ చేస్తే కూడా స్పందించని పరిస్థితి నెలకొంది. ఇది అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శ నం" అని తీవ్రంగా విమర్శించారు.

అంతేకాదు, లైసెన్స్ లేకుండా మైనర్ బాలుడితో వాహనాలు నడి పించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు బహిరంగంగానే కొనసాగుతున్నా యని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో జెసిబి, ట్రాక్టర్ యజ మానుల నుంచి "ప్రత్యేక బహుమ తులు" తీసుకుంటున్నారనే అనుమా నాలు కూడా వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రెవిన్యూ శాఖ నిర్లక్ష్యం వల్ల అక్రమ తవ్వకాలపై పూర్తిగా నియంత్రణ కోల్పోయిన పరిస్థితి నెలకొంది. ఇదే విధంగా కొనసాగి తే భవిష్యత్తులో పర్యావరణ, భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంపై త్వరలోనే భద్రాచలం సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేయనున్నట్లు కర్నే రవి తెలిపారు. అధికారులు ఇప్పటి కైనా స్పందించి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికు లు డిమాండ్ చేస్తున్నారు.

# మండల సమైక్య మీటింగ్‌లో దళిత మహిళకు అవమానం

- **అకౌంటెంట్ హస్తం ఉందన్న ఆరోపణలు – ఏపీఎంపై మహిళల ఆగ్రహం**



**వాజేడు, ఏప్రిల్ 20 (డీడీ9 వార్త):•**

మహిళా సాధికారతకు ప్రభు త్వాలు ప్రాధాన్యం ఇస్తున్న ఈ సమయంలో, ములుగు జిల్లా వాజేడు మండలంలో జరిగిన మండల సమైక్య సమావేశంలో దళిత మహిళకు జరిగిన అవమానం తీవ్ర చర్చనీయాంశమైంది. సమాచారం ప్రకారం, సమావేశం అనంతరం భోజన కార్యక్రమంలో భాగంగా మండల సమైక్య కార్యదర్శి తిప్పనప ల్లి ఉత్తరమ్మ భోజనం వడ్డిస్తుండగా, ఒక వివోఏ ఆమెను అవమానించిన ఘటన చోటుచేసుకుంది. "నువ్వు దళితురాలు, మాదిగ కుటుంబా నికి చెందినవు... నువ్వు వడ్డిస్తే మేము భోజనం చేయము" అంటూ ఆమెను తక్కువ చేసి మాట్లాడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన వెనుక మండల అకౌంటెంట్ భవాని హస్తం ఉందని మహిళలు ఆరోపిస్తున్నారు. ఇటీవల మండల సమైక్య అధ్యక్షురాలు రాజీనామా చేసిన నేపథ్యంలో, బాధ్యతలు నిర్వర్తి స్తున్న కార్యదర్శిని అవమానించడం సరైంది కాదని మహిళలు మండిప డుతున్నారు. ఇక ఈ వ్యవహారంలో ఏపీఎం సతీష్ వివోఏలకు వత్తాసు పలుకుతున్నారని, సమస్యను పరి ష్కరించాల్సిన స్థానంలో రాజీకి ఒత్తిడి చేస్తున్నారని డ్వాక్రా సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. మహిళా సంఘాలకు రుణాలు ఇప్పిస్తామని చెప్పి కొంతమంది వివోఏలు డబ్బులు వసూలు చేస్తు న్నారనే ఆరోపణలపై కూడా ఏపీఎం స్పందించలేదని గ్రామ సమైక్య సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాధితురాలు ఉత్తరమ్మతో పాటు డ్వాక్రా మహిళలు వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దళిత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.





# చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు
# ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం నాయకులు

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 21:**

ఈరోజు రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఉన్నటువంటి సింగరేణి కాంగ్రెస్ లేబర్ యూనియన్ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి గవర్న మెంట్ హాస్పటల్లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కే ఏడుకొం డలు మాట్లాడుతూ..ఈ రోజు తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబా బునాయుడు హైదరాబాదుని అభి వృద్ధి చేసినటువంటి గొప్ప ఘనుడు అదేవిధంగా జిల్లాల వారీగా నియో జకవర్గాల వారీగా ఎంతో అభివృద్ధి చేసినటువంటి మహానుభావుడు రామగుండం నియోజకవర్గంలో మొట్టమొదటగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తీసుకు వచ్చినటువం టి గొప్ప నాయకుడు అదే విధంగా ప్రతి ఊరికి కూడా రోడ్డు కరెంటు రామగుండం నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్యం కోసం వంద పడకల హాస్పిటల్ ని కట్టించటం శివాజీ నగర్ లో కొత్త కూరగాయల మార్కెట్ అదేవిధంగా కార్పొరేషన్ ఆఫీస్ కట్టించినటువంటి ఘనత కూడా తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ది అదేవి ధంగా తాగునీరు కోసం శారదా నగర్ లో పెద్ద ట్యాంకు సింగరేణి కార్మికులకు లాభాల వాటా 10 శాతం మరియు సింగరేణి నష్టాల్లో ఉన్నప్పుడు 12,500 కోట్లలో 600 కోట్లు మాఫీ చేయించి సింగరేణి కార్మికులకు ఎంతో మేలు చేసినటువంటి నాయకుడు అదేవిధంగా రామగుండంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినటువంటి గొప్ప నాయకుడు అందుకే రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేమంతా వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు తల పెట్టే ఏ కార్యక్రమానికైనా కూడా మేము ముందు ఉంటామని తెలి యజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కె నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర మాజీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింగరేణి కాంగ్రెస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి టిఎన్టిసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు రామగుండం నియో జకవర్గ కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, బేక్కం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యద ర్శి, స్వరాజ్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, మాటేటి లక్ష్మి టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షురాలు, రామగిరి రాజేశ్వరి కార్పొరేషన్ ఎస్సీ సెల్ కార్యదర్శి, సుందిళ్ల స్వామి కార్పొరేషన్ మాజీ ఎస్ఎస్ఎల్ కార్యదర్శి, ఇందారపు రాజబాబు. తెలుగుదేశం పార్టీ నా యకుడు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. ఏప్రిల్ 20**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతానికి చెందిన లబ్ధిదారు ఆడపు సరిత గారికి ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహ నిర్మాణా నికి సోమవారం నాడు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై పూజా కార్యక్ర మంలో పాల్గొని, లబ్ధిదారు సరితకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత మేలు చేయాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం విజయవం తంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్య



క్షులు శివ సైదులు, మైనారిటీ అధ్య క్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, S గణేష్ రెడ్డి, INTUC రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కురం రవి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రామాలయం గుడి నిర్మాణానికి భూమి పూజ ప్రత్యేక పూజలు చేసిన మంత్రి సీతక్క

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీదే విపేట గ్రామంలో శ్రీ రామాలయం గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. లక్ష్మీదేవి పేట గ్రామంలో సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం గుడి ని ర్మాణానికి ప్రభుత్వం నుండి సహ కరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరె క్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనా రాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను,ఉప సర్పంచ్ కొండ తిరుపతి, వెంబటి సదయ్య, వార్డు సభ్యులు సీనియర్ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పినపాక నియోజకవర్గంలో నిరంతర విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం..**

**మణుగూరు.ఏప్రిల్ 20**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పినపాక నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మా ట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్య మైన ఉచిత విద్యుత్ అందిస్తోం దని, ఎండాకాలంలో లోవోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అధికా రులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గాలివానల వల్ల చెట్లు విరిగి పడటం లేదా విద్యుత్ వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురైతే యుద్ధ ప్రాతిపదికన పు నరుద్ధరణ చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

విద్యుత్ లైన్ల నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు ఉదయం 10 గంటలలోపే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తీవ్ర ఎండల కారణంగా మధ్యా హ్నం వేళల్లో విద్యుత్ నిలిపివేస్తే వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బం దులు పడే అవకాశముందని, అందుకే పనుల సమయాన్ని అనుకూలంగా మార్చుకోవాలని అధికారులకు ఆదేశించారు.

నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఏఈలు, ఏడీఈలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబా టులో ఉండి, సాంకేతిక సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ సమావేశంలో భద్రాచ లం డివిజన్ విద్యుత్ శాఖ డి.ఈ. జీవన్ కుమార్, ఏ.డి.ఈ. ఉమా మహేశ్వరరావుఏ.డి.ఈ. లారెన్స్ మరియు వివిధ మండలాల ఏ.ఈలు పాల్గొన్నారు.



# జగిత్యాలకు బీఆర్ఎస్
# జైత్రయాత్ర

- **భారీగా తరలిన రామగుండం బీఆర్ఎస్ శ్రేణులు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 20**
**(డిడి9 వార్త):**

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జగిత్యా లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గ నాయకులు బయలుదేరారు. ఈ సభలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డిను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిం చనున్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపు ఐల్లయ్య యాదవ్, 6వ డివిజన్ కార్పొరే టర్ తోకల శ్యామిని రమేష్, గం గానగర్ పట్టణ అధ్యక్షుడు అచ్చే వేణు, అల్లం ఐల్లయ్య, మేకల కొమురన్న, కలవేన రవీందర్, జనగామ బొడ్డు మహేందర్, సిద్ద తిరుపతి, అరేళ్ళ రవితేజ, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- **అనుమతి లేని కట్టడాలపై కఠిన చర్యలు – అధికారులు హెచ్చరిక**
- **అక్రమాలకు చెక్... సింగరేణి భూముల రక్షణకు కఠిన చర్యలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 20 (డిడి9 వార్త):** సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టింది. శనివారం (18042026) సింగరేణి ఎవిక్షన్ డెమోలిషన్ కమిటీ ఆధ్వర్యంలో మిలీనియం క్వార్టర్స్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఫరూఖ్ కార్ వాషింగ్ సెంటర్ వద్ద నిర్మించిన కొత్త అక్రమ కట్టడాన్ని కూల్చివేశారు.

ఎస్టేట్స్ విభాగం అధికారులు, సెక్యూరిటీ విభాగం సహకారంతో ఈ చర్యలు చేపట్టారు. విలువైన సింగరేణి భూములను ఆక్రమించి నిర్మించే అక్రమ కట్టడాలను అడ్డుకునేందుకు రెండు విభాగాలు సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నాయి.

సింగరేణి భూముల్లో ఏ నిర్మాణం చేపట్టాలన్నా ముందస్తు అనుమతులు తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను గుర్తించి నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని హెచ్చరించారు.

ఆక్రమణదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని సింగరేణి అధికారులు తెలిపారు.



# గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీకి డిమాండ్

- **డీఎంఎఫ్ నిధులతో ఏర్పాటు చేయాలి – మున్సిపల్ నిర్లక్ష్యంపై ఆరోపణలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 20 (డిడి9 వార్త):** విద్యార్థి యువత జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) నిధులతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం లైబ్రరీ ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలు, స్థానిక యువత ఉద్యోగ అవకాశాల కోసం ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై ఆధారపడుతూ ఆర్థిక భారం పడుతున్నారని అన్నారు. సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దినేష్ ఆరోపించారు. లైబ్రరీ ఏర్పాటును అడ్డుకుంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను వివరణ కోరగా... రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు సుమారు రూ.60 లక్షల నిధులు కేటాయించామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల యువతకు చదువు, ఉద్యోగ అవకాశాల కోసం సెంట్రల్ లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని, వెంటనే స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని దినేష్ కోరారు.





# అంగన్వాడి టీచర్లకు మొబైల్స్, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు పంపిణీ

**అశ్వరావుపేట: ఏప్రిల్20 (డిడి 9 వార్త)** దమ్మపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం మొబైల్ ఫోన్లను ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో 134 మంది టీచర్లకు ఆయన చేతుల మీదుగా సెల్ ఫోన్లను అందించారు ఈ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమానికి అంగన్వాడి సేవలు ఎంతో కీలకమని వారికి సాంకేతిక సదుపాయాలు అందించడం ద్వారా అంగన్వాడి టీచర్లు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరని డిజిటల్ సేవల వినియోగంతో లబ్ధిదారులకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు అనంతరం దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడి నిర్మాణం పూర్తి అయిన 25 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వాసం రాణి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి,ఎంపీడీవో రవీందర్ రెడ్డి , నియోజకవర్గ హౌసింగ్ పరిశీలకులు జి .రాము, ఐసిడిఎస్ అధికారులు హౌసింగ్ అధికారులు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వివిధ వార్డుల మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ , రావు గంగాధర్ రావు, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, జగ్గారం సర్పంచి వంకా జానకి రాముడు, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, పట్వారిగూడెం ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాల జైత్ర యాత్రకు బయలుదేరిన వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం

- **రాష్ట్రానికి పెద్దదిక్కు, తెలంగాణ జాతిపిత కెసిఆర్...**
- **ప్రజా ఆశీర్వాద సభ ద్వారా ప్రజలకు భరోసా ఇవ్వనున్న గులాబీ అధినేత కేసిఆర్...**
- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి...**



**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 21:** గోదావరిఖని: జగిత్యాల జైత్ర యాత్రకు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించారు. అనంతరం పార్టీ నినాదాలతో హోరెత్తించారు. జైత్ర యాత్రకు బయలుదేరే వాహనాల శ్రేణిని పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... జగిత్యాల లో జరిగే కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిమంది గా రామగుండం నుంచి తరలి వెళ్తున్నామని అన్నారు. అయితే ఈ సభ ద్వారా గులాబీ బాస్ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు. గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వేలాది మందిగా ప్రత్యేక వాహనాల ద్వారా సభకు వెళ్తున్నామన్నారు. 40ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత న్యాయం జరగకపోవడంతో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రస్తుత ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడని పేర్కొన్నారు. దీంతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో సీఎం కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తద్వారా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, సింగరేణిలో ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశ పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. భవిష్యత్తు కార్యాచరణ పై కేసీఆర్ గులాబీ నేతలను కార్యోన్ముకులను చేస్తారన్నారని అన్నారు. ఇక రేవంత్ రెడ్డిని ప్రజలు గద్దె దింపే సమయం వచ్చిందని, భవిష్యత్తులో రాష్ట్రాన్ని పరిపాలించేది కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పోలాడి శ్రీనివాస రావు మాజీ కార్పొరేటర్లు పాలితం రవి నాయక్, దాతు శ్రీనివాస్, బొబ్బిలి సతీష్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, టీబీజీకేఎస్ నాయకులు రొడ్డ సంపత్, రాజ్ కుమార్, సురేందర్ ఉద్యమకారిణి పర్వ స్వాతి, పద్మ, మేకల రామస్వామి, బొట్ల పోషం, చొప్పరి శ్రీనివాస్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, సార్ల ఉదయ్, బొద్దుపల్లి రాజు, ఎండీ ఆతరుద్దిన్, ప్రేమ్ కుమార్, రమేష్, నరేష్, కొండా సురేష్, పోయిల రవి, అనిల్, యుగంధర్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఇంటర్‌లో సింగరేణి విద్యార్థుల సత్తా

- **పూర్వ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు**
- **సింగరేణి పాఠశాలకు గర్వకారణం**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 20 (డిడి9 వార్త):** సింగరేణి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను రుజువు చేస్తూ విద్యా రంగంలో అగ్రస్థానాలు సాధించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీలో చదువుతున్న బి.మనస్విని 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో MPC విభాగంలో చదువుతున్న కె.అస్మిత 470లో 464 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఎం.లోహిత 454 మార్కులు, సాజియా 420 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ ప్రతిభావంతులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎం. రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి. సంతోష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, పాఠశాల ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు.

ప్రారంభ దశ నుంచే విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్న సింగరేణి ఉన్నత పాఠశాల మరెందరో ప్రతిభావంతులను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.





# నారాయణపురం లో విగ్రహ పున: ప్రతిష్ట మరియు ధ్వజస్తంభం ప్రతిష్టాపన

- **అంగరంగ వైభవంగా కన్నుల విందుగా సాగుతున్న విగ్రహ ప్రతిష్ట..**
- **ఊరి ఆడబిడ్డలతో ఊరంతా సందడిలో శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం...**
- **ఊరు పెద్దలు సహాయ సహకారాలతో మిన్నంటిన సంబరాలు..**
- **రెండో రోజు సాగుతున్న 20 మందితో వేద పండితులతో హోమ యాగాలు....**

**అశ్వరావుపేట:ఏప్రిల్ 20(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం నారాయణపురం గ్రామంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే రెండో అతిపెద్ద శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయం నారాయణపురం లోనే ఉన్నది. వందల సంవత్సరాల క్రితం శ్రీ కోదండ రామలయం సన్నిధిలోగత 30 సంవత్సరాల క్రితం ప్రతిష్టించిన ఆ యొక్క విగ్రహం తీసి కొత్త విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమానికి పూనుకున్న గ్రామ పెద్దలు ఆర్థిక సహాయంతో ఎంతో గొప్పగా ఆలయ పున: నిర్మాణం భాగంగా గ్రామంలో వివిధ గ్రామాల, పట్టణాలలో నివసిస్తున్న ఈ గ్రామ వారసులు పెద్దలు పూనుకొని వారి సహాయ సహకారాలతో ఈ మహాత్కార కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో ఆడబిడ్డలు, బంధువులు, స్నేహితులు ,అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ శ్రీరామ స్మరణ తో ఆలయాలు మారు మోగాయి. మిగిలిన మూడు రోజుల కార్యక్రమంలో చివరి రోజు అయినా 23. 4. 2026 గురువారం యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట లు, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహా పూర్ణహుతి, మహాబలిహరణ, చివర రోజున జరుగుతాయని ప్రతిష్ట బ్రహ్మ పురోహితులు బాసిమంచి వాసుదేవ శర్మ ,మరియు బాసి మంచి సంతోష శర్మ ,తెలియజేశారు అదే రోజున భక్తుల సహాయ సహకారాలతో మహా అన్న సమారాధన జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నారదాసు పూర్ణచంద్ర రామారావు తెలిపారు .ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు చందా లక్ష్మీ నరసయ్య, నిర్మల పుల్లారావు, చిన్నంశెట్టి నరసింహారావు, చెడే సుబ్బారావు, చెడే రాంబాబు, నులకని శ్రీనివాసరావు, చందు వెంకట ముసలయ్య, కేశెట్టి ప్రసాద్, చందా రామారావు, బాసిపోయిన సత్యం, ఆకుల శీను, చిన్నంశెట్టి నాగేంద్ర, పసుపులేటి కొండయ్య, చిన్నంశెట్టి శ్రీనివాస్, కూకటి రామారావు, సవరం సుబ్బారావు, యాదగిరి రాము, మిండ .పెద్ద దుర్గారావు, ఆకుల నాగేశ్వరరావు, కుకునూరు బాపిరాజు, పసుపులేటి నరేష్, మరియు గ్రామ యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చిన్నారుల్లో చదరంగ ప్రతిభకు వేదిక...

- **అండర్-7, అండర్-11 క్రీడాకారులకు అవకాశం – స్టేట్ మీట్‌కు ఎంపిక**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 20 (డిడి9 వార్త):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు ఈ నెల 22న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్, కార్యదర్శి బజ్జూరి ప్రసాద్ తెలిపారు. అండర్ 7, అండర్11 విభాగాల్లో ఈ పోటీలు జరగనున్నాయి. అండర్ 7 విభాగంలో పాల్గొనదలచిన వారు 2019 జనవరి 1 లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలి. అండర్ 11 విభాగంలో పాల్గొనే వారు 2015 జనవరి 1 లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఈ పోటీలు బుధవారం ఉదయం 9 గంటలకు అమర్‌చంద్ కళ్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్, పెద్దపల్లిలో జరుగుతాయి. అండర్7లో 4 మంది అబ్బాయిలు, 4 మంది అమ్మాయిలు, అండర్11లో 4 మంది అబ్బాయిలు, 4 మంది అమ్మాయిలను ఎంపిక చేసి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందినవారై ఉండాలని, తమతో చెస్ బోర్డు, పావులు తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. సంప్రదించవలసిన నంబర్లు జి. శ్రీనివాస్: 9515342207
బజ్జూరి ప్రసాద్: 8897536218
సూరజ్ సింగ్: 8096659481




# అర్జీ-1లో ఉచిత వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

- **ఏప్రిల్ 27 నుంచి జేఎన్ స్టేడియంలో నెలరోజుల శిక్షణ – దరఖాస్తులకు ఆహ్వానం**
- **యువతకు గొప్ప అవకాశం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 20 (డిడి9 వార్త):**

వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్జీ1 ఏరియా క్రీడా మైదానం, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరం ఏప్రిల్ 27 నుంచి మే 21, 2026 వరకు కొనసాగుతుంది. సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఈ శిబిరం అందుబాటులో ఉంటుంది. నెల రోజుల పాటు అనుభవజ్ఞులైన శిక్షకులచే ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, బాక్సింగ్, కరాటే వంటి క్రీడాంశాల్లో శిక్షణ అందించబడుతుంది. శిక్షణ ఇవ్వదలచిన కోచ్‌లు జీఎం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. క్రీడల్లో ఆసక్తి గల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎస్సీ ఉప కులాలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

- **సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క**
- **ఉపకులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు**



**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవి పేటలో మంత్రి సీతక్కని కలిసి ఎస్సీ ఉపకులాలకు నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఉపకులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

లక్ష్మీ దేవి పేటలో రామాలయ భూమి పూజకు వచ్చిన సందర్భంగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాలకు రాజకీయ అవకాశం కల్పించి తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచాలని మంత్రివర్యులు సీతక్కని కోరారు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఉపకులాలకు ఏ ఒక్క నామినేటెడ్ పోస్ట్ గాని రాజకీయ పదవులు గాని ఏ రాజకీయ పార్టీలు ఇప్పటివరకు ఇవ్వలేదని గడ్డం వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా నామినేటెడ్ పదవులు ఇచ్చి రాష్ట్ర చరిత్రలోనే అగ్రగామిగా నిలవాలని సీతక్కను కోరారు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినా ఇప్పటివరకు ఎస్సీ ఉపకులాల లో విద్యాపరంగా ఉద్యోగ పరంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ తప్పకుండా నామినేటెడ్ పదవులు ఇచ్చే విధంగా రాజకీయ అవకాశాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారాని గడ్డం వెంకటేశ్వర్లు తెలియజేశారు. అదే విధంగా శాలువాతో సన్మానం చేసి తన కూతురు పెళ్లికి రావాలని శుభ పత్రికను అందజేసి సీతక్కను గడ్డం వెంకటేశ్వర్లు ఆహ్వానించారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాము..

**ఏప్రిల్ 20 డిడి9 వార్త వెంకటాపురం.**

తండ్రిని కోల్పోయిన అనాథలైన పిల్లలకు అండగా క్రిష్టపురం గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా గత ఐదు రోజుల క్రితం కామర్ల వ్యాదితో చనిపోయిన మడి రత్నాకర్ కుటుంబాన్ని పరామర్శించి. అనాథలైన భార్య పిల్లలకు మనో ధైర్యాన్ని నింపి అకుటుంబానికి దిశ దిన కర్మ ఖర్చుల నిమత్తం 5000 వేల రూపాయలు. అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంగం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరావు. ములుగు జిల్లా కార్యదర్శి బట్ట నాగేందర్. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ.. నీరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు. పోడెం సురేష్. బట్ట పురుషోత్తం. ట్రైబల్ లీడర్ కుచ్చింటి చిరంజీవి. మరియు గ్రామస్తులు పాల్గొని అభినందించారు.

# మంత్రి సీతక్కను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు

**డిడి 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో రామాలయం గుడి నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి సీతక్కను ఆర్యవైశ్య సంఘం ములుగు జిల్లా విభాగం అధ్యక్షురాలు కటకం మానస, శివుడు దంపతులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, ఆధ్యాత్మిక చింతన కలిగిన ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.





## ఆదివాసుల భూ సమస్య పరిష్కరించాలి...

- **ప్రజాదర్బార్లో కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వాన సంక్షేమ పరిషత్...**

**ఏప్రిల్ 20 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ ప్రాంతంలో ఏండ్ల తరబడి ఆదివాసులు భూములను సాగు చేస్తూ ఉన్నప్పటికీ వాళ్లకి ఎలాంటి హక్కు కల్పించడం లేదని అధికారులపై గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మండిపడ్డారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం నందు జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ,ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ కలెక్టర్ దివాకర్ ను కలసి ఏజెన్సీ ప్రాంత భూ సమస్యలపై మెమోరండం ఇవ్వడం జరిగింది.అనంతరం జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీ ఆదివాసులు ఏళ్ల తరబడి భూమిని తాగు చేస్తున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు ఆదివాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో ఈ భూమిపై గిరిజనేతరులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన వాళ్లని ఎదుర్కొని ఈనాడు ఆ భూమిని సాగు చేసే క్రమంలో ఫారెస్ట్ అధికారులు ఇది మా భూమి అంటూ చెప్పడం విడ్డూరం అన్నారు. వాడగూడెం (జి)సర్వే నెంబర్ 27 లో దాదాపు 140 ఎకరాలు రెవిన్యూ భూమి ఉన్నప్పటికీ,ఆ భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవ చేశారు.అదే సర్వే నెంబరు 27 భూమిలో గిరిజనేతరులకు పహాని రికార్డులు ఎంటర్ చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు దిక్కులు చూస్తున్నారా.. అని ఆయన మండి పడ్డారు. ఫారెస్ట్ భూములలో అనేక మంది గిరిజనేతరులు అక్రమ పట్టాలు పొందుతుంటే చోద్యం చూస్తున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తేల్చి చెప్పాలని సవాల్ చేశారు. కొమరం భీం కాలనీ ఆదివాసుల భూ సమస్యపై ఫారెస్ట్ అధికారుల వైఖరి మార్చుకోకపోతే త్వరలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఆదివాసికి సాగు చేసే హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తురస చంటి,కొమరం భీం కాలనీ ఆదివాసులు రమేష్ సంతోష్ లక్ష్మయ్య రాజేష్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేటలో నారా చంద్రబాబు నాయుడు గారి ఘనంగా76 జన్మదిన వేడుకలు....

- **కేక్ కట్ చేసినా,అశ్వరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాట్రం.స్వామి దొర...**

**అశ్వరావుపేట:ఏప్రిల్ 20 (డి డి9 వార్త)**

అశ్వరావుపేటలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినోత్సవం జరుపుకోవడం జరిగినది. బాబు ఒక బ్రాండ్, ఒక శిఖరం, ఒక విజనరీ, కొన్ని లక్షల మంది విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించి దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. అంటే కారణం చంద్రబాబు నాయుడు గారు తెచ్చిన విద్యలో విప్లవాత్మకంగా మార్పు ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాలని ఈ గవర్నెన్స్ తీసుకొచ్చి మౌలిక వసతులు కల్పించడం చంద్రబాబు నాయుడు ముందుచూపుకు నిదర్శనం. ఎంతోమంది ఎన్నో రకాలుగా విమర్శించిన విజన్ 2020 పెట్టుకొని దానికి అనుగుణంగా మార్పులు చేసుకుంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన విజనరీ నాయకుడు, ప్రపంచ పటంలోనే హైదరాబాదును గొప్పగా చూపించిన గొప్ప నాయకుడు ఎన్నో ప్రాజెక్టులు తెచ్చిన అపర భగీరథుడు బాబు గారికి ఈరోజు అశ్వరావుపేటలో ఆయన గారి 76 జయంతిని జరుపుకోవడం చాలా సంతోషం. అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి స్వామి దొర, మండల పార్టీ అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మేంద్రరావు, నాని , అంకుల్, కిషోర్ , సంకురాత్రి. సతీష్hmtv , ధర్మ అన్న,వెంకటేశ్వరరావు ,బన్ను పాల్గొన్నారు.

# అక్రమార్కుల చేతికే మళ్లీ కొనుగోలు కేంద్రాలు..!

- **గత అవకతవకలు మర్చిపోయారా..? సంబంధిత అధికారులపై ప్రజల ఆగ్రహం**
- **మండలమంతా కోడై కూసినా మళ్లీ వారికే బాధ్యతలు అప్పగింపుపై అనుమానాలు**
- **కొనుగోలు నిలిపివేసి నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్**

**మంగపేట ఏప్రిల్ డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వర్షాకాలం సీజన్లో నర్సాపూర్ గ్రామంలోని మ్యాక్స్ సెంటర్ నిర్వాహకులు పలు అవకతవకలకు పాల్పడి, తమ సంబంధికుల ఖాతాల్లోకి ప్రభుత్వ నిధులు మళ్లించిన ఘటన అప్పట్లో మండలవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నెలరోజుల పాటు ఈ వ్యవహారం మండలమంతా కోడై కూసిన విషయం తెలిసిందే.

ఈ ఘటనపై కొన్ని నిఘా వర్గాలు గుట్టుచప్పుడు కాకుండా విచారణలు జరిపినట్లు అప్పట్లో ప్రచారం జరిగినా, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిచ్చింది. ఇంతటి ఆరోపణలు, వివాదాలు జరిగినప్పటికీ ప్రస్తుత సీజన్లో మళ్లీ అదే వర్గాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలు అప్పగించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



ప్రత్యేకంగా అధికార పార్టీ అండదండలతో ఎన్ని కుంభకోణాలు చేసినా, ఎన్ని తప్పులు బయటపడినా తిరిగి వారికే కేంద్రాలు కట్టబెట్టడం చూస్తుంటే సంబంధిత అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు స్పష్టమవుతోందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఈ విషయంపై జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడలు నరేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రస్తుత కొనుగోలు ప్రక్రియను నిలిపివేసి, నిజాయితీగా పనిచేసే నిరుద్యోగ యువకులకు లేదా అర్హులైన వారికి బాధ్యతలు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.

అలా చేస్తే మాత్రమే రైతులకు న్యాయం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలకు చెక్ పడుతుందని, పారదర్శక వ్యవస్థ నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఈ వ్యవహారం మండల రాజకీయ, సామాజిక వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.





## పేద కుటుంబాలకు ఆర్థిక అండగా కళ్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకాలు

**పాలకుర్తి ఏప్రిల్ 20(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి పాలకుర్తి మరియు కొడకండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులు స్థానిక నాయకులు, అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 24,02,784/ విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు. అలాగే కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/ విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ రెండు మండలాలను కలిపి మొత్తం 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800/ మొత్తాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు సురేష్ నాయక్ కుమారస్వామి ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదానికి గురైన మహిళా కార్మికురాలిని పరామర్శించిన నాగెల్లి..

- **మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి.**

**మణుగూరు.ఏప్రిల్ 20 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 బేస్ వర్క్ షాప్ లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న యం అర్చన రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో స్థానికులు, తోటి కార్మికులు ఆమెను ఆటో ద్వారా స్థానిక సింగరేణి వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఉదయం మొదటి షిఫ్ట్ విధులు ముగించుకొని వస్తున్న క్రమంలో మెయిన్ చెక్ పోస్ట్ దాటి పీవీ కాలనీ ఏరియాకు వెళ్లే రహదారి వెంబడి ఉన్న చెరువు ముందు సింగారం గ్రామం లోపలి నుంచి ట్రాక్టర్ ఒక్కసారిగా రహదారి పైకి రావడం, డ్రైవర్ అజాగ్రత్తగా ట్రాక్టర్ నడపడం వల్లనే ట్రాక్టర్ తగిలి కింద పడిపోయినట్టు బాధితురాలు తెలిపినట్టు అయన పేర్కొన్నారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని సూపరిండెంట్ జ్యోతిర్మయి ని అడిగి తెలుసుకున్నారు. ఎడమచేయి కి ఉన్న మూడు వేళ్ళు ఫ్రాక్చర్ అయినట్టు ఎక్స్ రే చూపిస్తుందని మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం సింగరేణి ఆసుపత్రికి పంపిస్తున్నట్టు తెలిపారని ఆయన తెలియచేశారు. బాధితురాలికి ఆయన ధైర్యం అందించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కార్మికులు విధులకు రాకపోకలు సాగిస్తున్న క్రమంలో చెరువు ముందు సింగారం గ్రామం నుంచి ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని వేగ నియంత్రణ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారి వెంబడి గ్రామంలోకి వెళ్లడానికి రహదారి నిర్మించారని కానీ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం మూలంగా గ్రామం నుంచి అతి వేగంతో వాహనాలు వస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నాయని సింగరేణి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రమాద నివారణకు తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలియచేశారు.



ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, జంగం రాజ్ కుమార్, కోటేశ్వర రావు, రాజేష్ హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నాయకపోడు తెగ జనాభా వివరాలను సరిచేయాలని కలెక్టర్ కు వినతి

- **-నాయకపోడు తెగ కు ప్రత్యేక సీరియల్ నెంబర్ కేటాయించాలని డిమాండ్.**
- **-తప్పుడు లెక్కల వల్ల ఉద్యోగ, ఉపాధి, అభివృద్ధి అవకాశాలు కోల్పోతున్నాము.**



**గుండాల, ఏప్రిల్ 20 (డి డీ 9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక గణాంకాల్లో నాయకపోడు తెగ జనాభా వివరాలను సరిచేయాలని మరియు రాబోయే జనగణనలో ప్రత్యేక గుర్తింపునివ్వాలని కోరుతూ సోమవారం ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వం వివిధ మాధ్యమాల ద్వారా ప్రకటించిన జనాభా వివరాలలో నాయకపోడు తెగ జనాభాను అతి తక్కువగా (కేవలం 16,000 గా) చూపడం జరిగిందని, ఇది వాస్తవానికి పూర్తిగా విరుద్ధంగా ఉందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే మా జనాభా సుమారు 70,000 పైచిలుకుగా ఉందని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6 లక్షల నాయకపోడు జనాభా కలిగి ఉన్నామని, 1949లో షెడ్యూల్డ్ తెగల జాబితాలో స్వతంత్రంగా ఉన్న మా తెగను, 1950 లో గోండు తెగకు ఉప తెగగా మార్చి సీరియల్ నంబర్ 6 లో చేర్చడం జరిగిందని అన్నారు. దీనివల్ల మా ప్రత్యేక సంస్కృతి, ఉనికి కనుమరుగవుతున్నాయని, ఫలితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా, ఉద్యోగ అవకాశాలు మా జాతికి సరిగ్గా అందడం లేదని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వ సర్వేలోని తప్పులను వెంటనే సవరించి, మా వాస్తవ జనాభా లెక్కలను ప్రకటించాలని, రాబోయే కేంద్ర ప్రభుత్వ కుల గణన మరియు జనగణనలో నాయకపోడు తెగకు ప్రత్యేక కాలమ్ (Column) కేటాయించి మా వివరాలను నమోదు చేయాలని,

షెడ్యూల్డ్ తెగల జాబితాలో మా తెగకు తిరిగి ప్రత్యేక సీరియల్ నంబర్ కేటాయించి మా అస్తిత్వాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. మా జాతి ఉనికిని, హక్కులను కాపాడటానికి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని మేము విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బుద్వేల్ గడ్డ హిందువుల అడ్డ

- **ప్రపంచ దేశాలు కలిసివచ్చిన హిందువులను కదిలించలేవు**
- **హిందువులను సంఘటితం చేయడానికే హిందు సమ్మేళనం**
- **శ్రీ మాణికేశ మహాసంస్థానం దామర్ చేడు తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజి**
- **చండీ ఉపాసకులు భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు బ్రహ్మర్షి రేవల్లి రాజేష్ శర్మ**
- **ముఖ్యవక్త డాక్టర్.వేద ప్రకాశ్,మహిళ వక్త ప్రసన్న లక్ష్మీ**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 20 డిడి 9 వార్త**

ప్రపంచ దేశాలు కలిసివచ్చిన హిందువులను కదిలించలేవు

దేశంలోని హిందుత్వాన్ని సంఘటితం చేయడమే రాష్ట్రీయ స్వయం సేవక్ ఏకైక లక్ష్యమని శ్రీ మాణికేశ మహాసంస్థానం దామర్ చేడు తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ,చండీ ఉపాసకులు భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు బ్రహ్మర్షి రేవల్లి రాజేష్ శర్మ,ముఖ్యవక్త డాక్టర్. వేద ప్రకాశ్,మహిళ వక్త ప్రసన్న లక్ష్మీ ఉద్ఘాటించారు. హిందుత్వం ఎవరికి వ్యతిరేకం కాదని,సనాతన ధర్మం పరిరక్షణకు హిందువులను సంఘటితానికే హిందూ సమ్మేళనాలు దేశా వ్యాప్తంగా పండుగాల కొనసాగుతున్నాయని వారు స్పష్టం చేశారు.ఆదివారం శ్రీ శివాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో హిందు బంధువుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హిందూ సమ్మేళనం సభకు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులకు,సోదర, సోదరీ మణులకు, యువతీ, యువకులు హాజరకావడం సంతోషంగా ఉందన్నారు.ఈ సమ్మేళనం ఏ ఒక్కరికో వ్యతిరేకం కాదని,హిందువు తాను హిందువుగా తెలుసుకోవడంతో పాటు సంస్కృతిని గౌరవించుకోకునే ఆత్మీయ కలయిక అన్నారు.

సనాతన ధర్మం"వసుదైవ కుటుంబకం"అనే భావనను ప్రతిపాదిస్తుందని,సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

సమాజంలో విభజనల వల్ల ఐక్యత దెబ్బతింటుందని, అన్ని వర్గాల మధ్య సౌహార్దం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ సంస్కృతి ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం కలిగినదని,"అతిథి దేవో భవ" వంటి విలువలు ప్రపంచానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తు కాబట్టి విద్య,సాంకేతిక రంగాల్లో ముందుండాలని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలబడడం, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం నిజమైన ధర్మమని తెలిపారు.బుద్వేల్ గడ్డ హిందువుల అడ్డ అని అన్నారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల దేశభక్తి ప్రదర్శనలు,భారతీయ సంస్కృతి ప్రతిబింబించే నృత్యాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వాహకులు, హిందూ బంధువులు,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ఖానాపూర్ రోడ్డు విస్తరణ బాధితులకు అండగా ప్రభుత్వం

- **170 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన**
- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర ఏప్రిల్ 20 డిడి 9 వార్త**

గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామం సబితా నగర్‌లో రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లను కోల్పోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది.రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన 170 బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పిస్తూ, కొల్లూరులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించింది .ఈ ఇళ్లకు సంబంధించిన పట్టాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,స్థానిక నాయకులు రెవిన్యూ అధికారులతో కలసి లబ్ధిదారులకు అధికారికంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల కోసం ఇళ్లను త్యాగం చేసిన పేద కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చేస్తోందని తెలిపారు. అర్హులైన వారిని గుర్తించి పారదర్శకమైన విధానంలో 170 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,రెవెన్యూ అధికారులు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తమకు గృహ వసతి కల్పించినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# 104 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- **పేద కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది**
- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 20 డిడి 9 వార్త**

పేద కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

గండిపేట మండలంలో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన రెవిన్యూ అధికారులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ మొత్తం 104 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడంలో ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా వివాహ ఖర్చులు పెరుగుతున్న ఈ రోజుల్లో ఈ పథకాలు పేద కుటుంబాలకు పెద్ద అండగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందని,వాటిని ప్రజల వరకు చేరవేయడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.